

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 117 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 12 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు




### యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- డిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ,జూలై11(సమయజ్యోతి): హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామ చందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపు తోందన్నారు. త్వరలోనే తెలంగాణ లో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకు వస్తా మని.. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు.

## సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

### ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ హర్షం

హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్‌లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'మన తెలంగాణ'తో పాటు- వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయ. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు‘ అంటూ సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

### హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం

హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు.





## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

తిరుమల,జూలై11(సమయజ్యోతి): టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు.

2లో.

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

### -ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష-13న సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు




హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి): ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు.

## బిసి రిజర్వ్యషన్లతో నీకేం సంబంధం

### నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు

### కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్మిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

2లో.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన



### రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

2లో

మొదటి పేజీ తరువాయి

# దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు

రోహిత్ ఆత్మ హత్యకు కారణ మైన బండారు దత్తా త్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూని వర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామ చందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామ చందర్ రావు ఆందోళన చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమ ర్శించారు. దేశంలో దళితులు, ఆది వాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవ హరి స్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించ లేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూని వర్శిటీల సంక్షేమాన్ని పట్టించు కోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలం గాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క విమర్శించారు. యూని వర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్ రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూని వర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీ యాంశ మైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విష యాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు డిల్లీ యూని వర్సిటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యా యాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్వి చారణకు కోర్టును ఆశ్రయిం చామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.

మొదటి పేజీ తరువాయి

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

శుక్రవారం ఆయన మిడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

# నూతన విద్యార్థులకు స్వాగత ఉత్సవం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం రవీందర్ ఆధ్వర్యంలో ప్రెషర్స్ డే జరిపారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థులను, ఇదివరకటి విద్యార్థులు స్వాగతించారు. నూతన విద్యార్థులు శ్రద్ధ శక్తులతో చదివి పాఠశాలకు వన్నెతెవాలన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్, లక్ష్మణ్, శంకరయ్య, వీరస్వామి, గోవర్ధన్, జ్యోతి రాణి, జోష్న, రాజేందర్, శ్రీనివాస పిఈటి రాజశేఖర్ పాల్గొన్నారు.




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వానికి కృతజ్ఞతలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

బాల్కొండ

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామమని బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. ఎవరూ అడ్డుపడొద్దు'అని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రశాంత వాతావరణంలో బోనాలు

వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహన దారు లందరూ పోలీసులకు సహక రించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశా మన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది.. రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

# బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# సంబంధం లేనివారంతా పడి దోచుకున్నారు

## తెలంగాణ క్రికెట్ అసోషియేషన్

## కార్యదర్శి గురువారెడ్డి

హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి):

క్రికెట్ అంటే ఏమిటో తెలియని వారితో హెచ్‌సీఏ భ్రష్టపు పట్టిపోయిందని, అవినీతిలో కూరుకుపోయిందని తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి గురువారెడ్డి అన్నారు. జగన్మోహన్ రావు అనహర్హుడని వ్యాఖ్యలు చేశారు. క్లబ్‌లో ఉన్నవారు ఎందుకు సహకరించారని నిలదీశారు. బీసీసీఐ ఇచ్చే గ్రాంట్‌ను గ్రౌండ్‌ల అభివృద్ధికి, క్రీడాకారులకు ఉపయోగించాలి కానీ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. గతంలో ఉన్నట్టు ప్రస్తుతం లేదని.. అలా ఉంటే ప్రతీ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక క్రికెటర్ బయటకి వచ్చేవాడని గురువారెడ్డి అన్నారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్మోహన్ నీకు క్రికెట్ అంటే తెలుసా? ఎందుకు ఎలా ఎన్నికయ్యావు' అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ స్థాయిలో ఉన్న క్రికెటర్లకు గత పది సంవత్సరాలుగా గుర్తింపు ఇవ్వలేదన్నారు. తెలంగాణలో క్రికెట్‌కు గుర్తింపు వచ్చే వరకు పోరాడుతామని గురువా రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సిటీకే పరిమితం అయిందన్నారు. హెచ్‌సీఏలో ఎవరు ప్రెసిడెంట్ ఉన్నా అవినీతి జరుగుతోందని విమర్శించారు. ఐపీఎల్ నిర్వహణ కోసం బీసీసీఐ ప్రతీ సంవత్సరం హెచ్‌సీఏకు రూ.100 కోట్ల వరకు ఇస్తుందని ఆయన వెల్లడించారు. దాదాపు ఇప్పటి వరకు రూ.170 కోట్లు- గోల్ మాల్ జరిగిందని ఆరోపించారు. విజిలెన్స్ వారు విచారణ చేయడం.. తర్వాత సీఐడీ ఎంటర్ అవ్వడంతో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు- తెలిపారు. ఫేక్ క్లబ్ క్రియేట్ చేయడం, డాక్యుమెంట్లు- సృష్టించడం అంతా బయటపడిందని గురువారెడ్డి అన్నారు. ఎలక్షన్ కమిషన్ సంపత్ కుమార్ ఎలా ఇతనిని పోటీ చేయించారని ప్రశ్నించారు. జస్టిస్ నాగేశ్వర రావు చెప్పిన వివరాల ప్రకారం అంతకు ముందు నేర చరిత్ర ఉన్నవాళ్ళని కూడా విచారించాలని డిమాండ్ చేశారు. ఏ క్లబ్ కూడా సొంతంగా నడపట్లేదని స్పష్టం చేశారు. క్లబ్‌లలో ఉన్న 217 మంది సభ్యులు అందరూ దొంగలే. పబ్లిక్‌కు సంబంధించిన కోట్ల రూపాయలు ఎలా వాడుకున్నారు. దీని వెనక రాజకీయ నాయకులు ఎవరున్నా అన్నీ బయట పెడతాను. క్యాంటీన్‌ను కూడా ఎవరికి ఇచ్చారు? ఎంత నిధులు తిన్నారు అనే వివరాలు అన్నీ ఉన్నాయి. చాలా మంది దొంగలు ఇందులో ఉన్నారని మండిపడ్డారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

నం NW / 148 / WLLI / టెండర్ నోటీసు / 2025-26 , తేదీ: 10.07.2025 PUB/0837/25

ఇప్పటికే www.ireps.gov.in వద్ద అప్‌లోడ్ చేయబడిన టెండర్ వివరాలు

SL NO .: 1, టెండర్ నం.: T-202526-1-043, అధికారం: కో-ఆర్డ్, టెండర్ విలువ రూ.: 2,74,64,389.56 ఎర్నెస్ట్ డబ్బు రూ. 2,87,300.00 పూర్తి కాలం: పన్నెండు నెలలు, పని యొక్క వివరణ: నాండెడ్ స్టేషన్ వద్ద సరిహద్దు గోడ నిర్మాణం, టెండర్ రూపం యొక్క ఖర్చు రూ .: 0

SL NO .: 1, టెండర్ నెం.: T-202526-1-043, పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (జోనల్ వర్క్స్/ట్రాక్ వర్క్స్ మినహా)

పై టెండర్ 07.08.2025 న 15.00 గంటలకు మూసివేయబడుతుంది.
సీనియర్ డెన్ / కో - ఆర్డ్ / నెడ్

నం NW / 148 / WLLI / టెండర్ నోటీసు / 2025-26 , తేదీ: 19.07.2025 PUB/0838/25

ఇప్పటికే www.ireps.gov.in వద్ద అప్‌లోడ్ చేయబడిన టెండర్ వివరాలు

SL NO .: 1, టెండర్ నం.: T-202526-3-039, అధికారం: కో-ఆర్డ్, టెండర్ విలువ రూ.: 16578635.13 ఎర్నెస్ట్ డబ్బు రూ. 2,32,900.00 పూర్తి కాలం: పన్నెండు నెలలు, పని యొక్క వివరణ: ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ ADEN/AWB's అధికార పరిధిలో SSE/Pway/LSR మరియు SSE/Pway/AWB's లో పనిచేస్తుంది. DEN/W/NED's యొక్క అధికార పరిధి కింద, టెండర్ రూపం యొక్క ఖర్చు రూ .: 0

SL NO .: 2, టెండర్ నం.: T-202526-3-040, అధికారం: కో-ఆర్డ్, టెండర్ విలువ రూ.: 22386392.39 ఎర్నెస్ట్ డబ్బు రూ. 2,61,900.00 పూర్తి కాలం: పన్నెండు నెలలు, పని యొక్క వివరణ: ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ ADEN/PAU's అధికార పరిధిలో SSE/PWAY/PAU మరియు SSE/PWAY/HNL లో పనిచేస్తుంది. DEN/W/NED's యొక్క అధికార పరిధి కింద, టెండర్ రూపం యొక్క ఖర్చు రూ .: 0

SL NO .: 3, టెండర్ నం.: T-202526-3-041, అధికారం: కో-ఆర్డ్, టెండర్ విలువ రూ.: 15780089.61 ఎర్నెస్ట్ డబ్బు రూ. 2,28,900.00 పూర్తి కాలం: పన్నెండు నెలలు, పని యొక్క వివరణ: ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ ADEN/J's అధికార పరిధిలో SSE/Pway/J మరియు SSE/PWAY/SELU లో పనిచేస్తుంది. DEN/W/NED's యొక్క అధికార పరిధి కింద, టెండర్ రూపం యొక్క ఖర్చు రూ .: 0

SL NO .: 4, టెండర్ నం.: T-202526-3-042, అధికారం: కో-ఆర్డ్, టెండర్ విలువ రూ.: 434588769.81 ఎర్నెస్ట్ డబ్బు రూ. 23,23,000.00 పూర్తి కాలం: పద్దెనిమిది నెలలు, పని యొక్క వివరణ: నాండెడ్ డివిజన్: MMR-AWB విభాగం (SRDEN / W / NED) ట్రాక్ వెంట భద్రత ఫెన్సింగ్ / సరిహద్దు గోడను అందించడం 130 కిలోమీటర్ల వేగంతో & అంతకంటే ఎక్కువ NHAI యాంటీ క్రాష్ బారియర్ / W- బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి 115 km ఫెన్సింగ్ పొడవు (దశ -1). రూ .: 0 లో టెండర్ రూపం

SL No.: 4, టెండర్ నం.: T-202526-3-042,పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి): ఉక్కు సరఫరా, కల్పన మరియు అంగస్తంభన లేదా ఉక్కు పారిశ్రామిక షెడ్ లేదా స్టీల్ పిఎఫ్ ఆశ్రయం కలిగిన ఏదైనా పని మెటల్ రూఫ్ షీటింగ్ లేదా స్టీల్ ఫెన్సింగ్ లేదా డబ్ల్యూ-బీమ్ స్టీల్ క్రాష్ అడ్డంకులతో.

పై టెండర్ 01.08.2025 న 15.00 గంటలకు మూసివేయబడుతుంది.
A1037 సీనియర్ డెన్ / కో - ఆర్డ్ / నెడ్

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి

# ఇంటింటికి సంక్షేమ పథకాలపై సర్వే

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సూచన మేరకు బాల్కొండ మేజర్ పంచాయతీ 13వ బూత్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ యునుస్, ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకలు అందిన వారి వివరాలు, అందని వారి వివరాలు సేకరిస్తూ సర్వే జరిపారు. ఈ వివరాలు ప్రభుత్వానికి అందించనున్నారని తెలిపారు.





# బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా హనుమాన్ ఆలయంలో పూజలు జరిపి, అనంతరం డాక్టర్ బ్రహ్మయ్య స్మారక పీపుల్స్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేరుగు అంజయ్య గౌడ్, మీస సంజీవ్ చిట్నేని శ్రీనివాసరావు, పద్మా హరిబాబు, గోపికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 11న నేషనల్ రైట్స్ మూమెంట్ సదస్సు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 11.**

జూలై, 22న నిర్వహించబోయే నేషనల్ రైట్స్ మూమెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నామని నిర్మల్ జిల్లా చైర్మన్ సోఫీ మొహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ఔ%ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు ఎం.పి.రాజేష్ ఆచార్య, జాతీయ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మొహమ్మద్ సాహిల్ ఖాన్ వస్తున్నారని పేర్కొన్నారు. టీఎన్జీవో భవనం నిర్మల్ లో జరిగే ఈ అవగాహన కార్యక్రమానికి నిర్మల్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, సదస్సు జయప్రదం చేయలని పిలుపునిచ్చారు.మీడియా సమావేశంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సోఫీ మొహమ్మద్ ఇలియాస్, జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్ బిన్ హాది, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసాక్ అలీ, జిల్లా సెక్రటరీ ఇర్ఫాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.




# పాఠశాలలకు వంట పత్రాలు పంపిణీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం ఎంఈఓ బట్టు రాజేశ్వర్, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వంట పాత్రలు పంపిణీ చేశారు. గతంలో వారికి అందజేసిన వంట పాత్రలు వినియోగంలో అవి దెబ్బతినడంతో వాటి స్థానంలో ప్రభుత్వం కొత్తవీ సరఫరా చేసింది. వాటిని విద్యాధికారి చేతుల మీదుగా ఆయ పాఠశాలల వంట కార్మికులకు అందజేశారు.



# జనాభా నియంత్రణే సహజ వనరుల సంరక్షణ - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మండల జనాభా నియంత్రణతో సహజ వనరుల సంరక్షణ సాధ్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండలం పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభా నియంత్రణకు యూఎన్ డీపీ ఆద్వర్యంలో 1989లో పలు కార్యక్రమాలకు నాంది పలికారని గుర్తు చేశారు. టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) 2.1 కంటే తక్కువ ఉండాలని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో (టీఎఫ్ఆర్)1.6 శాతం ఉందని వివరించారు.

జనాభా నియంత్రణతో సహజ వనరుల పై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వనరుల సంరక్షణ తో భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అవగాహన శిబిరాలు నిర్వహించి, కుటుంబ నియంత్రణతో లాభాలు, లైంగిక విద్య, మహిళలు, విద్యార్థులకు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత, వ్యాధుల పై వివరించాలని తెలిపారు. అర్హులైన పురుషులు, మహిళలకు సిరిసిల్ల, వేములవాడ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారని వెల్లడించారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పెంచలయ్య, వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్న జంటలు, ఒకరే సంతానం ఉన్న దంపతులను అభినందించారు. అనంతరం ర్యాలీ ని కలెక్టర్ ప్రారంభించారు. పిహెచ్సీ లో తనిఖీ చేసి అన్ని వార్డుల్లో తిరిగి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్య సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పెంచలయ్య పాల్గొన్నారు.



# నిర్మల్ జిల్లా మహిళా సాధికారికారతలో ఆదర్శం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో**

**జూలై 11.**

ఇందిరా మహిళా శక్తి సంబరాలు హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల సాధికారికంలో నిర్మల్ జిల్లా రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు వంటి అంశాల్లో నిర్మల్ జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లా మహిళా సంఘాలు నిర్మల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల్ని నిర్మల్ జిల్లా మహిళలు సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, నిర్మల్ మహిళా సంఘాలు అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి. బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు లలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అవార్డులు కూడా సాధించాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మహిళా సంఘాల బృందాలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండలం కిసాన్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్రవంతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లి శరీరము మరియు మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరియైన సమయమని తెలిపారు. చిన్న కుటుంబంతో ఉన్న లాభాలను, బాల్యవివాహాలతో జరిగే అనార్థాలను వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాలరావు, సూపర్వైజర్ మేరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ వీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.




# పి హెచ్ సి లో వనమహోత్సవం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

వన మహోత్సవాన్ని పురస్కరించుకొని బాల్కొండ మండలం కిసాన్ నగర్ పిహెచ్ సి లో శుక్రవారం వైద్యాధికారి స్రవంతి, సిబ్బంది కలసి 30 వివిధ రకాల చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక
సంపాదకీయం

# వినియోగంలో మానవ వనరుల వైఫల్యం !

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి.కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగించుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంతమైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది.

# ఎంపీ గెడం నగేష్ అధ్యక్షతన దిశా సమావేశం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**




జిల్లా ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో గల కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంటు సభ్యులు గొడెం నగేష్ అధ్యక్షతన శుక్రవారం దిశా (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ - దిశా) సమావేశం యందు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై సమీక్ష నిర్వహించగా,ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా,బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్,పంచాయతీ రాజ్,ఆరోగ్య,విద్య,వ్యవసాయం,నీటి పారుదల,రహదారులు తదితర 33 శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయా శాఖల కు సంబంధించిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పై సమగ్రంగా చర్చించి దిశా నిర్దేశం చేశారు.ఎంపీ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని అన్నారు.విద్యా,వైద్యం,గ్రామీణాభివృద్ధి,మహిళా శిశుసంక్షేమశాఖ,యువత కోసం నైపుణ్యాభివృద్ధి.పీవీటీజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు సమర్పించారు.పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను కూడా చర్చించి,వాటికి తగిన పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ సమావేశం లో ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,డిఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్,సీఈవో జితేందర్ రెడ్డి,డిఆర్డీఓ రవీందర్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



పారదర్శకంగా లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి, ముస్తాబాద్ మండల కేంద్రం మాతృశ్రీ గార్డెన్స్ లో ముస్తాబాద్, గూడెం, కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల లాటరీ కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 94 ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రొసీడింగ్స్ అందిస్తామని, ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల వద్ద రోడ్డు, ప్లంబింగ్ పనులు నిర్మించాల్సి ఉందని వీటి నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు కలెక్టరేట్ నిధుల నుంచి మంజూరు చేసి, నెల రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పనకు ఇసుక, మోరం (మట్టి) సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ సంబంధిత లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో సాండ్ ట్యాక్సీ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 200 మంది యువకులకు వాహనాలు అందించే వారి ద్వారా ఇసుక మట్టి తరలింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గూడెం గ్రామం పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తాలారీ రాణి పీడీ, హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, తాసిల్దార్ సురేషు, ఎంపీడీవో బీరయ్య, ఈఓ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రెడ్డి, అధికారులు, నాయకులు, దేవి రెడ్డి, అంజన్ రావు, ఎల్లా గౌడ్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే స్మృతి సమితి

## ప్రతిభా పురస్కారాల అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**




ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నట్లు అఖిల భారతీయ మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సుకుమార్ పేట్కులే, సాంబన్న శెండే లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మహాత్మ జ్యోతిరావు ఫూలే ను పరిచయం చేసిన మహానుభావుడు కీర్తిశేషులు ముదిగొండ ఈశ్వరయ్య గారి జ్ఞాపకార్థం హైదరాబాద్ కి చెందిన వారి కుమారులు ముదిగొండ సతీష్ కుమార్ హైదరాబాదులో జూలై ఆరవ తేదీన ప్రతిభా పురస్కారాలను అందించగా అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అభ్యర్థన మేరకు అదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలం కుచ్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శెండే సమీక్ష మరియు తాంసి మండలం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కప్పర్ల విద్యార్థిని ధారట్ల కీర్తి లయ లకు తల రెండు వేలు రూపాయల నగదు ప్రశంసా పత్రము శాలువా లతో అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఫూలే గెస్ట్ హౌస్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు అందించనున్నట్లు మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే తెలిపారు. కాగా ఈ సమావేశానికి మాలి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సకాలంలో హాజరై విద్యార్థుల ప్రగతిలో భాగస్వాములు కాగలరని కోరనైనది.

## సొనాల విద్యార్థికి జార?ండ్ ఐఐటీ లో సీటు

**సమయజ్యోతి న్యూస్ జూలై 11 బజార్ హత్నూర్ బోథ్**


సొనాల మండల కేంద్రానికి చెందిన కటకం చంద్రశేఖర్ టీచర్ కుమారుడు సాత్విక్ జార?ండ్ ధన్ బాద్ లోని ఐఐటీ లో సీఎస్సీ విభాగంలో సీటు సాధించడం జరిగింది. ఐఐటీ లో జనరల్ ర్యాంక్ - 5600, ఓబీసీ ర్యాంక్ - 1179 సాధించడంతో తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ తరపున తుల శ్రీనివాస్ సాత్విక్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇర్ల ఎర్రన్న, భూషణ్, ఓస శ్రీధర్ లు పాల్గొన్నారు.



## నిధులకై మేయర్ కమిషనర్ హామీ ఇచ్చారు కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

గురువారం సాయంత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మీటింగ్ లో నగర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కమీషనర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి సమావేశంలో పాల్గొని రామచంద్రాపురం డివిజన్ లో ఉన్న సుమారు రు 3.20 కోట్ల సీసీ పనుల కొరకు వినతిపత్రం ఇచ్చి శాంక్షన్ చెయ్యాలని కోరినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మేయర్ కమీషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే తప్పకుండా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలియ చేశారు



## అమరచింత లో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్బంగా అమరచింత పట్టణంలోని బిజెపి జెండా కట్ట దగ్గర బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు క్యామ భాస్కర్, మెర్వ రాజు మాజీ ఎంపీటిసి కేక్ కట్ చేసి అనంతరం కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర మంత్రి తన పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బర్త్ డే గిఫ్ట్ గా ఇవ్వండి చాల అభినందనీయమని అన్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సినియర్ నాయకులు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, జి. వాటర్ శ్రీనివాస్ యాదవ్, రాకేష్ శెట్టి, శ్రీనివాసులు,మెర్వ అనిల్, క్యామ భరత్, కిన్నెరఅర్జున్ కుమార్, సాకలి రవి, వగ్గు పాండు, రఘురాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి సిరిసిల్ల ప్రతినిధి**

వేములవాడ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర నేత ప్రతాప్ రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు డా. రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు జరిపి కోడెమొక్కులు చెల్లించుకున్నారు. వారికి, స్వామివారి ఆశీస్సులు ఉండాలని మొక్కుకున్నారు.



## కార్మికుల పని గంటలు పెంచడమంటే కార్మికుల స్వేచ్ఛ జీవితాలను హరించడమే:సిఐటియు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**



పట్టణలో మందమర్రి మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పని 10 నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని విడుదల చేసిన జీవో నెం 282 ను వెంటనే రద్దు చేయాలని 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికుల పని గంటలు పెంచడ మంటే కార్మికుల స్వేచ్ఛ జీవితాలను హరించడమే నినాదాలు చేస్తూ జీవో నెం 282 పత్రాలను కాలబెట్టి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ సంకీర్ణ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు కార్మిక వర్గానికి ఉన్న 49 చట్టాల నుంచి 29 చట్టాలను రద్దు చేసి 4 లెబర్ కోడ్ ల రూపంలో దాడి చేస్తుంటే, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతాం అంటునే బిజెపి ప్రభుత్వం కంటే ముందే ఒక అడుగు ముందుకు వేసి కార్మికుల పని 10 నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని జీవోను విడుదల చేయడమంటే బడాపెట్టుబడి దారులకు కార్మిక వర్గాన్ని బానిసలను చేసే కుతుహలం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఎక్కువ ఉన్నట్లు ఉందని అన్నారు. కార్మికుల వేతనాలు పెంచండి అంటు కార్మిక వర్గం ముక్త కఠంతో వేడుకుంటున్న పట్టించుకో కుండా ఇలా కార్మికుల పని గంటలు పెంచడం దుర్మార్గమని పని గంటల పెంపుతో కార్మికుని వ్యక్తిగత స్వేచ్ఛ, జీవితాన్ని హరించడమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని అలాగే కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే బిజెపి మోడీ ప్రభుత్వం పై ఐక్యంగా కార్మికవర్గం ఏలాంటి పోరాటం చేస్తుందో అలాంటి పోరాటాలను రాష్ట్ర ప్రభుత్వం పై కూడా చేయడానికి కార్మిక వర్గం వెనకడదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు మందమర్రి అధ్యక్ష కార్యదర్శులు జి ఐలయ్య, ఎం నర్సయ్య, నాయకులు రాజశేఖర్, సంగి పోషం, దుర్గయ్య, లక్ష్మణ్, పోసు, శంకరమ్మ, మల్లమ్మ, రజిత, కళావతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**



రుద్రారం గ్రామం హనుమాన్ దేవాలయం లో విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు అన్నారు గుడి లోకి ఆగంతకుడు చొరబడి విగ్రహాలను ధ్వంసంచేసిన విషయం తెలుసుకున్న సంగారెడ్డిజిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మెదక్ %వీూ% రఘునందన్ రావు ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి కలిసి అక్కడకి వెళ్ళి పోలీస్ వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంగారెడ్డి పటాన్ చేరు ప్రాంతంలో తరచూ జరిగాయని మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని వారు అన్నారు సదాశివ పెట్ పట్టణంలో జరిగినప్పుడు మతిస్థిమితం లేని వ్యక్తి అనే సాకుతో వదిలేశారని పటాన్ చేరు పరిధిలోని జిన్నారంలో కోతుల పేరు చెప్పి వదిలేశారని ప్రతి సారి ఏదో ఒక సాకు చెప్పి వదిలేస్తున్నారని అన్నారు కేవలం హిందూ దేవీదేవతల విగ్రహాలను మాత్రమే ధ్వంసం చేయడం వెనుక కచ్చితమైన కుట్ర కోణం ఉందనే అనుమానం కలుగుతుందని వెంటనే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తే తప్ప మళ్ళీ పునరావృతం కావని పోలీస్ వారిని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు ప్రతాప్ రెడ్డి సంగమేశ్వర్ బీజేవైఎం నాయకులు ప్రవీణ్ హిందూ సంఘాల నాయకులు సుభాష్ రుద్రారం గ్రామస్థులు పెంటేష్ రాజేష్ విరారెడ్డి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నగదు ప్రోత్సాహకాలు అందచేసిన భూమి ఆకాశం

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**



శుక్రవారం రామచంద్రాపురం గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ శాసన సభ మాజీ ప్రోటెం చైర్మన్ శ్రీ వి భూపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి హాజరై రామచంద్రాపురం మండల పరిధిలోని 8 ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు సుమారు రూ.91,000 మరియు తెల్లాపూర్ కు 60వేల రూపాయల విలువైన నగదు బహుమతులు ప్రకటించారు గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ప్రతి బ్రాంచ్ నుండి ముగ్గురు ఉత్తమ విద్యార్థులకు మొత్తం రూ.48,000 విలువైన నగదు ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి కి అందజేశారు ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో రామచంద్రాపురం మండల విద్యా శాఖ అధికారి రాథోడ్ కు అందజేశారు ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.4,000 ద్వితీయ స్థానానికి రూ.3,000 తృతీయ స్థానానికి రూ.2,000 ప్రోత్సాహకాలు అందచేశారు భేల్ జెడ్పిహెచ్ఎస్ కొల్లూరు కేజీబీవీ ఉస్మాన్ నగర్ టీజీఎంఎస్ వెలిమెల జెడ్పిహెచ్ఎస్ వెలిమెల జెడ్ పి హెచ్ ఎస్ రామచంద్రాపురం ఎంజేపీటీబీసీ మహిళా కళాశాల రామచంద్రపురం జెడ్ పి హెచ్ ఎస్ నాగులపల్లి పాఠశాలల విద్యార్థులకు ఈ ప్రోత్సాహకాలు అందించనున్నారు ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ కుమార్ గౌడ్ విష్ణు వర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ చిన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు విద్యార్థులకు ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని యువత భవిష్యత్తు దిశగా అంకితమై ముందుకు సాగాలని నేతలు ఆకాంక్షించారు

# కాంగ్రెస్ జెండా మోసిన వారికి పదవులు

## - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

## రానున్న రోజుల్లో బీసీ లకు మంచి రోజులన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

కాంగ్రెస్ జెండా మోసిన వారికి తప్పకుండా పదవులు వస్తాయని ఇందుకు తానే ఉదాహరణ అని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.జిల్లా కు సంబంధించి పార్టీ పదవులు గతంలో ఢిల్లీ నుంచి వచ్చేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రత్న గార్డెన్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు.పార్టీ శ్రేణులు అభిప్రాయం మేరకే నిర్ణయం ఉంటుందని వెల్లడించారు.పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే తప్పకుండ అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.సమయం వచ్చినప్పుడు అందరికి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.మరోపక్క ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వర్గం 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులు అమలుకు కేబినెట్ తీర్మానం చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం పనిచేస్తోందని కష్టపడి పనిచేస్తే పదవుల్లో అందరికి అవకాశం ఉంటుందని వివరించారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనతో 153 వరకు పెరగనున్నాయని తెలిపారు.మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయని తెలిపారు.మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి ఆశీర్వాదంతో తాను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు గుర్తుచేశారు.అందరి ఆమోదం తోనే జిల్లా కమిటీలో పదవులు ఉంటాయని చెప్పారు.అనంతరం ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎవరికీ పదవులు వచ్చినా అందరం కలిసి పని చేస్తామని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి వరకు పోరాడామని తెలిపారు.ఆ సమయం లో ఒక్కరు కూడా స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం లేకున్నా ఏకంగా 50వేల ఓట్లు తెచ్చుకున్నానని తెలిపారు.గతంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు ఎప్పుడు కూడా ఈ స్థాయిలో ఓట్లు రాలేదని తెలిపారు.మరోపక్క లోక్ సభ ఎన్నికల్లోనూ 77వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు.మరి కొన్ని ఓట్లు వచ్చి ఉంటే ఎంపీ గా గెలిచే వాళ్ళమని పేర్కొన్నారు.పార్టీలో ఎక్కువ మంది ఉన్నా కొంత మందికే పదవులు వస్తాయని ఎవరికి వచ్చిన అందరూ సహకరించాలని కోరారు.ఓపిక తో ఉంటే పదవులు తప్పకుండ వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశం లో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,ఎమ్మెల్సీ దండే విఠల్,డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజరెడ్డి,మాజీ ఎంపీ సోయం బాపూరావు,మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు,టీపీసీసీ కార్యదర్శి,అదనపు ఇంచార్జి ఇంద్రకరణ్ రెడ్డి,ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ,బోథ్,ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జిలు ఆడే గజేందర్,శ్యామ్ నాయక్,బోరంచు శ్రీకాంత్ రెడ్డి,గోక గణేష్ రెడ్డి,సాయిచరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆదర్శ డివిజన్ గా పటాన్చెరు డివిజన్

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతూ ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ ఆల్విన్ కాలనీ వెంకటేశ్వర కాలనీ నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలలో సిసి రోడ్లు యాదవ సంఘం నాయి బ్రాహ్మణ సంఘం ముదిరాజ్ సంఘం స్మశాన వాటికలలో రెండు కోట్ల 51 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలతో పాటు పట్టణంలో మౌలిక వసతులతో పాటు సిసి రోడ్లు యుజిడీలు నిర్మిస్తున్నామని తెలిపారు స్మశాన వాటికలలో మౌలిక



వసతుల కోసం నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు కాలనీల మధ్య అంతర్గత రహదారుల నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తున్నామని తెలిపారు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ పట్టణ పుర ప్రముఖులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్పీ డా. జి. జానకి షర్మిలని కలిసిన ఆర్ ఎస్.ఐలు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 11.**

నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఆర్మ్డ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు(ఆర్.ఎస్ ఐ) లు ఆన్-ఫీల్డ్ ట్రైనింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఈ రోజు జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల, ఐపీఎస్ గారిని మరియు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి (అడ్మిన్) గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పోలీసు సేవ అనేది ప్రజల రక్షణకోసం, న్యాయం కోసం. క్రమశిక్షణ, జవాబుదారీ తనంతో కూడిన విధులు నిర్వహించడం వలనే పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పొందవచ్చు" అని పేర్కొన్నారు. ఆర్.ఎస్.ఐలు తమ శిక్షణలో నేర్చుకున్న అనుభవాలను పంచుకుంటూ, భవిష్యత్తులో జిల్లా పోలీసు యంత్రాంగానికి తమవంతు సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.



# మాదకద్రవ్యాలు మానండి

## పోలీసు, విద్యార్థి సేన ఉమ్మడి కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మాదకద్రవ్యాల నివారణకై బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం పోలీసు సిబ్బంది, విద్యార్థి సేన ఉమ్మడి కార్యక్రమం నిర్వహించారు. హైవే నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి తాగడం వలన కలిగే నష్టాలను వివరించారు విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్ మీద విద్యార్థి సేన రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల అవగాహన కార్యక్రమం చేపట్టారు రాష్ట్రంలో డ్రగ్స్ రూపుమాపడానికి విద్యార్థి సేన ఎప్పుడు ముందుంటుందని మరియు విద్యార్థులు స్త్రీల పట్ల సోదర భావం కలిగి ఉండాలని చెప్పారు మరియు బాల్కొండ మండలం ఎస్సై శైలేందర్ మాట్లాడుతూ బ్రతికి తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు మరియు కఠినమైనటువంటి చట్టాలు గురించి వివరిస్తూ యువత స్నేహితుల బారిన మరియు సోషల్ మీడియా ప్రభావం వలన ఈ వ్యాపించే డ్రెస్ ప్రభావం చాలా ప్రమాదకరమని డ్రగ్ తీసుకున్న తర్వాత విద్యార్థులు పూర్తిగా దానికి అడిక్షన్




అయితున్నారని దానివలన వారి భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందని మరియు అలాంటి డ్రగ్స్ తీసుకుని వారిని ప్రోత్సహించే వారిని కూడా కఠినమైన చర్యలు ఉంటాయని బాల్కొండలో ప్రతి ఒక్క జంక్షన్ దగ్గర మరియు నోటీసు చేయబడ్డ ప్రదేశం వద్ద పోలీసు ప్రొటెక్షన్ పెట్టి గంజాయిని రూపుమాపుతామని వివరించారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మరియు కళాశాల బృందం మరియు పోలీస్ శాఖ వారు మరియు విద్యార్థి సేన నాయకులు ప్రణయ్ వికాస్ అక్షయ్ సిద్దు నందు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు, కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ హాలులో పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణను ప్రారంభిస్తూ మాట్లాడారు. కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు ఎఫ్.ఐ.ఆర్, పంచనామా, నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము, గోప్యత పాటించాలని తెలిపారు.అదనపు డీసీపీ బస్వా రెడ్డి, ట్రైనింగ్ సి టి సి ఎ సి పి మస్తాన్ అలీ, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్.కృష్ణయ్య, ఈరవత్రి అనిల్

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య గారితో పాటు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘాల ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పరమత సహనానికి ప్రతీక పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**



పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలతో చర్చించి అతి త్వరలో విగ్రహాల పునః ప్రతిష్టాపనతో పాటు సీసీ కెమెరాలు బలిపీఠం ఆలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు శుక్రవారం ఉదయం గ్రామ పుర ప్రముఖులు పోలీసు అధికారులతో కలిసి ఆలయాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ సందర్శించారు ఆలయ పరిసరాలను పరిశీలించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం మతిస్థిమితం లేని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో తెలిసిందని తెలిపారు ఘటన జరిగిన వెంటనే గ్రామ పెద్దలతో పాటు పోలీసులు అధికారులతో చర్చించి ఆవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు అన్ని వర్గాల ప్రజలు సంయమనంతో వ్యవహరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గం ప్రతీక అని అన్నారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ సిఐ వినాయక రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి రుద్రారం పీఏసీఎస్ అధ్యక్షులు పాండు మాజీ ఎంపీటీసీలు రాజు హరిప్రసాద్ రెడ్డి నాగరాజు శ్రీనివాస్ గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు

# ప్రపంచ జనాభా వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణంలో మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్మెల్యే పిలు వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జూలై 11వ తేదీ నుండి 18 వ తేదీ వరకు ప్రపంచ జనాభా వారోత్సవాలు జరుపుకుంటారని ఈ ఉత్సవాల్లో జనాభా వృద్ధి వలన కలిగే సవాళ్ల పై ప్రజల్లో అవగాహన కలిగించడం, అవగాహన కార్యక్రమాలతో వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా అందిస్తున్న అవగాహన కార్యక్రమాలతో మన దేశంలో జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లాలో అవగాహన కార్యక్రమాలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పైన తాత్కాలిక పద్ధతులైన కండోమ్ గర్భనిరోధక మాత్రలు అంతరా ఇంజక్షన్లు ఐయూసీడీ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచామని దీనిని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

## జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**



రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అంకిత భావంతో కృషి చేస్తూ, తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు దోహదపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లాకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్నందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత వానాకాలం పంటలకు గాను రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేశారు. వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర, ఇతర అన్ని రంగాలకు కలిపి రూ. 17990.59 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ప్రాధాన్యత రంగాలకు రూ. 13928.92 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న రుణ వసతి గురించి వారికి అవగాహన కల్పిస్తూ, ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులకు విద్యా రుణాలను అందించేందుకు చొరవ చుపాలన్నారు. అదేవిధంగా వివిధ వర్గాల అభ్యున్నతి, ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల కింద బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్ధవంతంగా అందించాలని అన్నారు. వీధి వ్యాపారాలు నిర్వహించే వారికి సూక్ష్మ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని, తద్వారా వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఆర్థిక తోడ్పాటును అందించినట్లు అవుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలలో అరవై సంవత్సరాలు పైబడిన వారికి కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి, అవసరమైన వారికి రుణాలు అందించాలని సూచించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది దివ్యాంగులు సభ్యులుగా ఉన్న సంఘాలకు కూడా బ్యాంకులలో ఖాతాలు తెరిచేందుకు అనుమతించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ రాములు, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై విస్తృత అవగాహన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**

మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి మహిళా సంఘాల సభ్యులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డీఆర్డీఓ సాయగౌద్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీ నేతృత్వంలో తెలంగాణా సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎం.జీ ఫంక్షన్ హాల్ లో ఒక బృందం, దొంకేశ్వర్ మండలంలోని సత్తె గంగవ్వ ఫంక్షన్ హాల్ లో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు, మహిళా శక్తి కాంటీన్ లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు.



# రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ ప్లెక్సీకి పాలాభిషేకం

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**



రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ కేబినెట్ తీర్మానం చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ రత్న గార్డెన్ లో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జి రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,ఎమ్మెల్సీ దండే విఠల్,డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజరెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ,మాజీ ఎంపీ సోయం బాపూరావు,మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు,ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్,ఆదిలాబాద్ బోథ్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జిలు కంది శ్రీనివాస రెడ్డి,ఆడే గజేందర్,శ్యామ్ నాయక్,ఇంద్రకరణ్ రెడ్డి,గోక గణేష్ రెడ్డి,చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లో నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు ప్రాణాలు కోల్పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్లలోని వెంకటాపూర్ జంక్షన్, వేములవాడ నాంపల్లి ఐ రోడ్ , అనుపురం, ముస్తాబాద్, తంగళ్ళపల్లి, పెద్దూరు రగుడు జంక్షన్ ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర రోడ్ల లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సమీపంలో గల ఆయుష్మాన్ భారత్ అమలు చేసే ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలి అనే అంశం ప్రస్తుత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు.రోడ్ల వెంబడి ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై వ్యా అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తోలగించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో టి జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు, ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం



నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ,వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డీఈవో వినోద్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎంహెచ్వో రజిత మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ఎక్సైజ్ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందించిన -ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఇల్లు లేక బాధపడుతున్న నిరుపేదలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన,ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీరామ్ కాలనీలో ఇంద్రమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసి,ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఇప్పటివరకు నియోజకవర్గంలో దాదాపు 4800 మందికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.రాజకీయాలకతీతంగా,పార్టీలకతీతంగా ఎవరైతే పేద వాళ్ళు ఉన్నారో వారికి పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.సాధ్యమైనంత త్వరగా మంజూరైన ఇళ్లను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధోని జ్యోతి,జోగు రవి,ప్రశాంత్,నరేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం అంటే బిజెపి వారికి కక్ష ఉందనేది స్పష్టం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఏపీ మంత్రి నారా లోకేష్ కు, అక్కడి నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, తెలంగాణ లేని భారత దేశ చిత్రపటాన్ని బహుకరించడం అమానుషం అంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం అంటే బిజెపి వారికి కక్ష ఉందనేది స్పష్టమైందని అన్నారు. దేశంలోనే పల్లె ప్రగతి కార్యక్రమంలో దేశం మొత్తం 32 అవార్డులు ప్రకటిస్తే - ఒక తెలంగాణ రాష్ట్రానికి 19 పథకాలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, ఇలాంటి అనేక కార్యక్రమలతో దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని కేసీఆర్ తెచ్చారని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు సర్వర్ పాషా, దబ్బెడ రాజు పాల్గొన్నారు.



## ప్రవేట్ టీచర్లకి రెండో శనివారం సెలవు ఇవ్వాలి..డివైఎఫ్ఐ

**సమయజ్యోతి అచ్చంపేట**

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలో ప్రైవేటు టీచర్గా పనిచేస్తున్న వ్యక్తులందరికీ రెండో శనివారం సెలవు మంజూరు చేయాలని నిబంధన ఉన్నప్పటికీ ప్రైవేటు యజమాన్యం పాఠశాలలను మరియు విద్యార్థులను టీచర్లను పాఠశాలకి రప్పించి పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుంది. ఈ విధానాన్ని డివైఎఫ్ఐ తీవ్రంగా ఖండించడం జరుగుతోంది. జిల్లాలో నియోజకవర్గాల్లో ఏ ప్రైవేటు పాఠశాల లు నడిపిన ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధ%శీ% సైదులు డిమాండ్ చేశారు. విద్యాధికారులు ఆ ప్రైవేట్ విద్యాలయ%శీ% గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై ప్రైవేటు టీచర్లపై ఒత్తిడిలు తీసుకొస్తే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



## గల్ఫ్ బాధిత కుటుంబానికి 10 లక్షల పరిహారం చెక్కు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహార చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం కుటుంబానికి మంజూరైన పరిహార చెక్కును కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లో అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లాడు. అనారోగ్య కారణాలతో మరణించాడు. వెంకటేశం పని చేసిన కంపెనీ నుంచి పరిహారం రూ. 10, 81,121 చెక్కు వచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశం బార్య ముత్యం పద్మకు కలెక్టర్, చెక్కు అందజేశారు.



## గల్ఫ్ లో వకుడిపై దాడి స్వగ్రామానికి రాగానే మృతి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల**

జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లిన యువకుడు స్వదేశానికి రాగానే మృతిచెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రికి చెందిన రాజు(21) డ్రైవింగ్ పని కోసం 10 రోజుల కిందట సౌదీ వెళ్లగా అక్కడ గొర్రెలు మేపడం, ఎడారిలో కూలి పనులు చేయించారు. తాను డ్రైవింగ్ పనికోసం వచ్చానని ప్రశ్నించడంతో అక్కడి యజమాని రాజుపై దాడి చేశారు. దీంతో రాజు తిరిగి స్వగ్రామానికి రాగానే కడుపు నొప్పితో హాస్పిటల్‌లో చేరి, పరిస్థితి విషమించి మృతి చెందాడు



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ఏర్గట్ల మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. నవాబ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆ బాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సహాయాన్ని కార్యకర్తల ద్వారా అందజేశారు. మునిమాణిక్యం సునీల్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సహాయాన్ని కార్యకర్తల చేతుల మీదుగా అందజేశారు.



# హెసిఎ అవకతవకలపై లోతైన విచారణ

## నిందితుల కస్టడీకి సిఐడి పిటిషన్

హైదరాబాద్,జూలై11(సమయజ్యోతి):

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు.ఈ నేపథ్యంలో నిందితులను మరింతగా విచారించాల్సిన అవసరం ఉందంటూ, తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)మల్కాజ్‌గిరి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది. సీఐడీ తమ పిటిషన్‌లో నిందితులను 10 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కస్టడీ పిటిషన్‌పై నేడు మల్కాజ్‌గిరి కోర్టు విచారణ జరిపనుంది. విచారణ అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. హెచ్‌సీఏ వ్యవహారాలపై విచారణ చేస్తున్న సీఐడీ, అసోసియేషన్ పేరుతో భారీగా అక్రమాలు చోటు-చేసుకున్నట్టు- గుర్తించింది. హెచ్‌సీఏకి వచ్చిన నిధుల దుర్వినియోగం, క్లబ్బులకు జరిగిన నిధుల కేటాయింపు, ఖర్చుల తీరును తేల్చే క్రమంలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఈ అవకతవకలకు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు- అధికారులు భావిస్తున్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి గత రెండు సంవత్సరాలలో హెచ్‌సీఏకి దాదాపు రూ. 300 కోట్లు- వచ్చినట్టు సమాచారం. ఈ మొత్తంలో ఎన్నికలు, క్లబ్‌లకు నిధుల మంజూరు, ప్రాజెక్టుల కేటాయింపులపై అనేక ప్రశ్నలు నిలుస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత కోసం సీఐడీ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని కోరుతోంది. ఈ కేసు నేపథ్యంలో హెచ్‌సీఏలో ఉన్న లోపాలను సమూలంగా పరిష్కరిం చాలని, ఆటతో నడిచే వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఐ ఈఆలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఐఈఆ కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు ఇవ్వాలని లేఖలో సీఐడీని ఈడీ కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు ఈడీ నమోదు చేయనుంది.

# మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

## -కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు ఆందచేత

## -కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక-విమర్శలు గుప్పించిన మాజీమంత్రి

హైదరాబాద్,జూలై11(సమయజ్యోతి):

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిం దని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్ రావు. అసెంబ్లీలో కూడా మూడు సార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయట పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణా నదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞా నాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాక ముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్‌ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పు పై సీఎం రేవంత్‌రెడ్డి కేంద ప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండా యి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

# కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు కిడ్నీలు పనిచేయని వారు 9మంది

## హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

హైదరాబాద్,జూలై11(సమయజ్యోతి):

కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# బిసి బిల్లుతో కవితకు ఏం సంబంధం

## ఆమె క్రెడిట్ కొట్టే ప్రయత్న మేందో

## ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం

న్యూఢిల్లీ,జులై 11(సమయజ్యోతి):

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు.. బీసీ బిల్లుకు ఏం సంబంధమని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై ఆమె హడావుడి చేస్తుందంటూ మండిపడ్డారు. బీసీ బిల్లును సైతం కవిత హైజాక్ చేస్తుందని ఆరోపించారు. అయినా ఈ బిల్లు ఆమోదం పొందడంలో నీ పాత్ర ఏమిటంటూ కల్వకుంట్ల కవితను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. బీసీలపై ముసలి కన్నీరు కార్చడం మానేయాలంటూ ఆమెకు ఆది శ్రీనివాస్ హితవు పలికారు.
లేని రంగులు పూసుకుంటే ప్రజలు నమ్ముతారనేది వారి భ్రమని వ్యంగ్యంగా అన్నారు. కవిత మై డియర్ డాడీ అంటూ ఒక లేఖ రాసింది.. డాడీ మీరు ఇంటికి పరిమితం అయ్యారని కవిత అంటు-ందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆది శ్రీనివాస్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా బీసీలు అందరూ సంబరపడి పండగ చేసుకుంటు-ంటే కవిత ఏదో కష్టపడినట్లు-గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఆర్డినెన్స్ తీసుకు రావడం బీసీల విజయమన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లోని బీసీ నేతలంతా.. కాంగ్రెస్ పార్టీని అభినందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు- ఆయన మంత్రి వర్గం కష్ట పడుతుందన్నారు.ప్రతిపక్ష నేతగా ఉండి కూడా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలన్నీ మద్దతుగా ఉంటాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన బిల్లు.. కేబినెట్‌లో ఆమోదం పొందిన జులై 10వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆది శ్రీనివాస్ అభివర్ణించారు. అలాగే రాష్ట్రంలో శాస్త్రీయంగా కుల గణన జరిగిందన్నారు. బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆ యా వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ క్యాంపెనర్‌గా పని చేస్తున్నారన్నారు. ఈ బిల్లును అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి సైతం పంపించామని గుర్తు చేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉంటే.. దానిని 21 శాతానికి దింపిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే చెల్లిందని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

## పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి):

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

# మాదంతా టీమ్ వర్క్

## అంతా కలసి ముందుకు సాగుతున్నాం: భట్టి

న్యూఢిల్లీ,జులై 11(సమయజ్యోతి):

తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ- పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ-వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

# హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా

## పదవి ఆశించి రాజీనానామా చేయలేదు

## చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా

## ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

హైదరాబాద్,జులై 11(సమయజ్యోతి):

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

# హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

## 42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజనిక న్యాయం

## దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది

## రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు



ఖమ్మం,జులై 11(సమయజ్యోతి):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచాడని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభి వర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రజలందరికీ గర్వపడే రోజులు ఇవని రేణుక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతోందని తెలిపారు. ఎవరెవరో మాటలు చెప్పారు కానీ.. చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆమె స్పష్టం చేశారు. గురువారం జరిగిన కేబినెట్ తీసుకున్న 42శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయం వల్ల వారికి రాజకీయాల్లోనే కాదు.. ఉద్యోగాల్లోనూ మెరుగైన అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో భర్తలు కూడా గౌరవం చూపించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయంలో బీసీలకు చరిత్ర సృష్టించే నిర్ణయం తీసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. నాకు దేశవ్యాప్తంగా మెసేజ్‌లు వస్తున్నాయి. ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రేణుకా చౌదరి అన్నారు. మరోవైపు బీఆర్‌ఎస్ పార్టీపై ఆమె విమర్శలు గుప్పించారు. వాళ్లు పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి.. ఎందుకంటే వాళ్లు అలాగే ఉన్నప్పుడు మేము అధికారంలో ఉంటాం. బీఆర్‌ఎస్‌లో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని వ్యాఖ్యానించారు. ఇన్ని సంవత్సరాలు నాయకులు చెప్పినవి సొల్లు కబుర్లే.. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన సీఎం లభించడమే గొప్ప విషయం. రేవంత్ రెడ్డి చేసిన నిర్ణయం దేశానికి మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నాం అని అన్నారు.

# ఇంధన సరఫరా స్విచ్‌లో ఆఫ్ అయ్యాయా
# ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం

**వాషింగ్టన్,జూలై11(సమయజ్యోతి):** ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశ పూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది. అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయ పడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు. మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచ నాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్ పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు - వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచి స్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు ఎఫ్‌ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకు సాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు-చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుం డగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్ బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

-భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా-లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ

- ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

**చెన్నై,జులై 11(సమయజ్యోతి):** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# మానవ వనరులను వినియోగించుకోవాలి

## అత్యధిక జనాభా మనకో అసెట్

## జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**అమరావతి,జూలై11(సమయజ్యోతి):** జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు




భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి కటెల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

# రష్యా నుంచి చమురు దిగుమతులు

## ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది

## కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి

**న్యూఢిల్లీ,జూలై11(సమయజ్యోతి):** రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

## జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ

**టోక్యో,జూలై11(సమయజ్యోతి):** ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించు కునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది. జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్‌ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపీడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపీడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

# బలూచీలో 9మంది ప్రయాణికుల కాల్చివేత

**లాహోర్,జూలై11(సమయజ్యోతి):** బస్సులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందిని కిందకు దించి దారుణంగా కాల్చి చంపారు. ఈ సంఘటన పాకిస్తాన్‌లోని అల్లకల్లోల బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. ప్రావిన్స్‌లోని జోబ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ప్రయాణీకుల బస్సు నుండి పంజాబ్‌కు చెందిన తొమ్మిది మంది ప్రయాణికులను దింపి.. తిరుగుబాటు-దారులు కాల్చి చంపారని అసిస్టెంట్ కమిషనర్ జోబ్ నవీద్ ఆలం తెలిపారు. క్వెట్టా నుండి లాహోర్‌కు వెళ్తున్న బస్సును ఆపి ప్రయాణికుల ఐడి కార్డులను తనిఖీ చేసి.. వారిలో తొమ్మిది మందిని కిందకు దింపి కాల్చి చంపారు. మృతులు పంజాబ్ ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారిగా గుర్తింపు. తొమ్మిది మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారని ఆయన అన్నారు.

# అహంకారమే పతన హేతువు !
## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,జూలై11(సమయజ్యోతి):** ప్రతి వ్యక్తీ గొప్పవాడు కావాలని కలలు కంటుంటాడు. కొందరు విశేషంగా ధనం సంపాదించి, తాము గొప్పవారమనే భ్రమతో గర్విస్తారు. మరికొందరు హోదా లభించగానే అధికార దర్పం, అహంకారం ప్రదర్శిస్తారు. ఇది సహజం. కానీ, అందరికన్నా గొప్పవాడు కావాలని కొందరు ఆరాటపడతారు.అలా కావటానికి చేతనైన అన్ని రకాల విధానాలూ అనుసరిస్తారు. అడ్డదారులు తొక్కుతారు. అవినీతికి సిద్ధపడతారు. అనాయాసంగా, నిస్సంకో చంగా అబద్ధాలు ఆడతారు. ఇది కూడా ఆధిక్యతాభావం వల్లనే!కొందరు తమకంటే అందరూ తక్కువ స్థాయిలోనే ఉండాలని కోరుకుంటారు. తమకన్నా ఎవరు మించిపోతున్నా భరించలేరు. అసూయతో కుమిలిపోతారు. వారిమీద కక్షగా ఉంటారు. అవకాశం లభిస్తే, ఏదో విధంగా, తమకన్నా అధికులకు అపకారం చేస్తారు. వారికి కష్టనష్టాలు కలిగినప్పుడు, లోలోపల సంతోషపడుతూ, పైకి కపట సానుభూతి ప్రకటిస్తారు.దుర్యోధనుడికి సుయోధనుడు అనే మరొక పేరు ఉంది.

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం కష్టమే..



భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే.వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి. 2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు.గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం.కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.



## ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఫీల్డింగ్ వైఫల్యం

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఫీల్డింగ్ వైఫల్యం కొనసాగుతోంది. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ భారత ఆటగాళ్లు కీలకమైన క్యాచ్‌లను నేలపాలు చేశారు. రెండో రోజు ఆట తొలి సెషన్‌లోపే భారత ఆటగాళ్లు నాలుగు క్యాచ్‌లు వదిలేయడం గమనార్హం. ముఖ్యంగా రెండు రోజు ఆట ప్రారంభంలో టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ వదిలేసిన క్యాచ్ జట్టుకు తీవ్ర నష్టం చేసింది. మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఇంగ్లండ్ డేంజరస్ బ్యాటర్ జెమీ స్మిత్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను స్లిప్‌లో కేఎల్ రాహుల్ అందుకోలేకపోయాడు. మహమ్మద్ సిరాజ్ వేసిన 87 ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ క్యాచ్‌ను రాహుల్ పట్టి ఉంటే జెమీ స్మిత్ ఒక్క పరుగుకే వెనుదిరిగేవాడు. కానీ ఈ అవకాశంతో అతను క్రీజులో పాతుకుపోయాడు. ఈ ఓవర్‌కు ముందే బుమ్రా.. బెన్ స్టోక్స్(44) క్లీన్ బౌల్డ్ చేశాడు. రాహుల్ క్యాచ్ వదిలిన తర్వాతి ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు తీసాడు. జెమీ స్మిత్ కూడా ఔటై ఉంటే ఇంగ్లండ్ తొలి సెషన్‌లోనే ఔటయ్యేది. కానీ రాహుల్ ఇచ్చిన లైఫ్‌తో స్మిత్ చెలరేగాడు. దూకుడుగా ఆడి 102 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. బ్రైడన్ కార్స్‌తో కలిసి 8వ వికెట్‌కు అజేయంగా 82 పరుగులు జోడించాడు. దాంతో ఇంగ్లండ్ 353/7 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. తొలి రోజు ఆటలో భారత ఆటగాళ్లు మూడు క్యాచ్‌లు నేలపాలు చేశారు. బుమ్రా బౌలింగ్‌లో బెన్ డకెట్ ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను పంత్ అందుకోలేకపోయాడు. నితీష్ బౌలింగ్‌లో ఒలీ పోప్ క్యాచ్‌ను గిల్ చేజార్చాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఒలీ పోప్ ఇచ్చిన మరో క్యాచ్‌ను రాహుల్ అందుకోలేకపోయాడు. ఈ ఫీల్డింగ్ వైఫల్యం టీమిండియాకు తీరని నష్టం చేసింది.

# ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

## ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా

## ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్

లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్?లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు.ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్? 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్?లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్?ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు.రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్?ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్- కార్స్ మంచి పార్ట్?నర్?షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్? మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్?కు వెళ్లింది.లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్?ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్?ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చిలర్లో బషీర్?తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్?ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్?ను ముగించాడు. దీంతో పేస్?కు అనుకూలమైన ఈ పిచ్?పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది.తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్?ను పెవిలియన్?కు పంపి టీమ్ఇండియాను గేమ్?లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్?ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

# అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనత..

## చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో అత్యధికసార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్- సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా (5/74) ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు డబ్ల్యూటీసీలో ఇది 12వ ఐదు వికెట్ల ఘనత. ఈ క్రమంలో అతను రవిచంద్రన్ అశ్విన్ రికార్డ్‌ను అధిగమించాడు. రవిచంద్రన్ అశ్విన్ 11 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్‌ను అత్యధికసార్లు ఔట్ చేసిన బౌలర్‌గా కూడా బుమ్రా రికార్డ్ సాధించాడు. ఈ క్రమంలో ప్యాట్ కమిన్స్ రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. లార్డ్స్ టెస్ట్‌లో సెంచరీతో చెలరేగిన జోరూట్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని ఔట్ చేయడం బుమ్రాకు 11వ సారి కాగా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 15వ సారి. వన్డేల్లో మూడు సార్లు ఔట్ చేసిన బుమ్రా.. టీ20ల్లో ఒకసారి పెవిలియన్ చేర్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో జోరూట్‌ను ప్యాట్ కమిన్స్ 14సార్లు ఔట్ చేశాడు. టెస్ట్‌ల్లో అతన్ని 11 సార్లు పెవిలియన్ చేర్చిన కమిన్స్.. వన్డేల్లో మరో మూడు సార్లు ఔట్ చేశాడు. ఈ జాబితాలో జోష్ హజెల్ వుడ్(13), రవీంద్ర జడేజా(13), ట్రెంట్ బౌల్ట్(12) తర్వాతి స్థానాల్లో నిలిచారు.ఓవర్‌నైట్ స్కోర్ 251/4తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకే ఆలౌటైంది. జోరూట్(199 బంతుల్లో 10 ఫోర్లతో 104) సెంచరీతో రాణించగా.. జెమీ స్మిత్(56 బంతుల్లో 6 ఫోర్లతో 51), బ్రైడన్ కార్స్(83 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీలతో రాణించారు. బెన్ స్టోక్స్(44), ఒలీ పోప్(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(5/74) ఐదు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(2/85), నితీష్ కుమార్ రెడ్డి(2/62) రెండేసి వికెట్లు పడగొట్టారు.రవీంద్ర జడేజా ఓ వికెట్ తీసాడు. ఒక్క పరుగు వ్యక్తిగత స్కోర్ వద్ద జెమీ స్మిత్ ఇచ్చిన క్యాచ్‌ను కేఎల్ రాహుల్ నేలపాలు చేయడం టీమిండియా కొంపముంచింది. ఈ అవకాశంతో చెలరేగిన అతను 8వ వికెట్‌కు బ్రైడన్ కార్స్‌తో కలిసి 84 పరుగులు జోడించాడు. జెమీ స్మిత్ క్యాచ్ పట్టి ఉంటే ఇంగ్లండ్ 300 పరుగులకే ఆలౌటయ్యేది. బుమ్రా అందించిన ఆరంభాన్ని చెత్త ఫీల్డింగ్‌తో భారత ఆటగాళ్లు నాశనం చేసుకున్నారు.

# ఆసియా కప్ 2025 రద్దు అయ్యే అవకాశం!!?

సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, ఈ ఆరు దేశాల టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న సమయంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కావచ్చు, కానీ అంతకు ముందు, జూలై 24న ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ఢాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించింది, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా లేనందున బీసీసీఐ సంతోషంగా లేదు. ఆసియా కప్ నిర్వహణపై బీసీసీఐ మౌనం వహించడం స్పాన్సర్లను, ప్రసారకర్తలను గందరగోళానికి గురి చేసిందని నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్‌తో మ్యాచ్‌లు ఆడుతుందని నివేదిక పేర్కొంది. భారతదేశం ఇప్పటికీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాలని యోచిస్తోందా అని తెలుసుకోవడానికి ఏసీసీ అధికారికంగా బీసీసీఐని విచారించింది.సభ్య దేశాలన్నీ తమ ఏర్పాట్లను ఖరారు చేసుకోవడానికి 15 రోజుల సమయం ఇచ్చామని ఏసీసీ అధికారి ఒకరు తెలిపారు. ఏదైనా సభ్య దేశం స్వయంగా హాజరు కాకూడదనుకుంటే, వారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు. కానీ సమావేశం ఢాకాలో మాత్రమే జరుగుతుంది. అయితే, భారత్, శ్రీలంక దీనిపై ఆసక్తి చూపలేదు. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి.



%జ%బీసీసీఐకి మూడు-నాలుగు బోర్డుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని ఆ అధికారి తెలిపారు. మేం దానిని పరిశీలిస్తున్నాం. భారత జట్టు రెండు-మూడు నెలలు ఖాళీగా కూర్చోవాలని బోర్డు కోరుకోదు. ఆసియా కప్ ఆతిథ్య హక్కులను నిలుపుకోవాలని బీసీసీఐ భావిస్తున్నప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నాహాలను ఖరారు చేసే ముందు ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్లకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అయితే క్రికెట్ వేరే విషయం అని అధికారి తెలిపారు. ఏసీసీ శ్రద్ధ చూపకపోతే, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.

# భారత వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్!

## జాతీయ మీడియాలో వార్తలు

భారత వన్డే జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ జాతీయ మీడియాలో వార్తలు వస్తుండడం భారత క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. శ్రీలంక జట్టుతో జరగబోయే వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ వహిస్తాడని వార్తలు వస్తున్నాయి. అలాగే గిల్ కు టీ20 వైస్ కెప్టెన్సీని కూడా అప్పగిస్తారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. దీనిపై ప్రస్తుత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మతో బీసీసీఐ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.టెస్టు క్రికెట్‌లో రోహిత్ శర్మ ఫామ్ కోల్పోవడంతో అతని టెస్ట్ కెరీర్ ముగియడం అనివార్యమని అంతా భావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో పేలవ ప్రదర్శన తర్వాత ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టుల నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్‌గా రోహిత్ భారత్‌కు అనేక గొప్ప విజయాలను అందించినప్పటికీ బ్యాటర్‌గా టెస్టుల్లో అంత గొప్పగా రాణించలేకపోయాడు. 2027 ప్రపంచ కప్ ను దృష్టిలో ఉంచుకొని రోహిత్, కోహ్లీ వన్డేలలో కొనసాగాలని నిర్ణయించుకున్నారు. వన్డేలలో రోహిత్ శర్మ అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నందున కెప్టెన్‌గా కొనసాగుతాడని అందరూ ఊహించారు. అయితే ఒక ప్రముఖ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికపై చేసిన పోస్ట్ ప్రకారం.. టీమిండియా తదుపరి వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలిపారు. టెస్టుల్లో టీమిండియా పగ్గాలు చేపట్టిన గిల్.. రోహిత్ నుంచి వన్డే సారథ్య బాధ్యతలను కూడా తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ పోస్ట్ సోషల్ మీడియా వేదికగా వైరల్ అయింది. దీనిపై ప్రస్తుతం నెట్టింట జోరుగా చర్చ జరుగుతోంది. దీనికి చాలా మంది మద్దతు తెలపగా.. మరికొందరు ఆశ్చర్యపోయారు.ఈ లోపు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు తిరిగి రావాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బీసీబీ పరస్పర నిర్ణయంతో ఈ సిరీస్‌ను వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ఈ సీనియర్ ఆటగాళ్లు నవంబర్‌లో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు తిరిగి వన్డేలలో ఆడనున్నారు. ప్రపంచ కప్‌కు ముందు భారత్ కొన్ని వన్డేలు మాత్రమే ఆడనుంది. కాబట్టి ఈ స్టార్ ఆటగాళ్లు ఫిట్‌గా, ఫామ్‌లో ఉండటం వారికి పెద్ద సవాలుగా మారనుంది.




# పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

## నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి



తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది.మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం అని శ్రుతి వివరించారు.



# రేణూదేశాయ్ సర్జరీ గురించి నెట్టింట ఆసక్తి

2009లో పవన్ కల్యాణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న రేణు దేశాయ్, అకీరా నందన్, ఆద్య అనే ఇద్దరు పిల్లలకు తల్లయ్యారు. 2012లో వీరి వివాహ బంధానికి బీటలు వారాయి.. విడాకుల అనంతరం రేణు సినిమాలకు కూడా దూరమయ్యారు. అప్పటినుంచి తల్లిగా తన పాత్రను పోషిస్తూ పిల్లలకే ప్రత్యేక సమయం కేటాయించారు. అయితే రేణూ దేశాయ్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రేణూ దేశాయ్ తాజాగా తన ఇన్‌స్టా స్టోరీలో కూతురు ఆద్యతో దిగిన పిక్ షేర్ చేస్తూ.. సర్జరీ తర్వాత నా ముద్దుల కూతురితో కలిసి డిన్నర్ డేట్‌కి బయటకు వెళ్లాను అంటూ క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ తర్వాత రేణూ దేశాయ్‌కి సర్జరీ జరగడమేంటి, ఆమెకు ఏమైందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇక రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాలో నటించారు. హేమలత లవణం పాత్రలో కనిపించినా.. ఆ సినిమా ఫెయిల్ కావడంతో ఆమె మళ్లీ సినిమాలపై ఆసక్తి చూపడం లేదు. రేణు దేశాయ్ ఇప్పుడు జంతు హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ సామాజిక కార్యకర్తగా మారారు. మూగజీవాల సంక్షేమానికి సొంతగా ఎన్జీవో కూడా ప్రారంభించారు. ఈ సంస్థకు ఉపాసన కొణిదెల అంబులెన్స్ సదుపాయం అందించడం విశేషం. ఇక ఇదిలా ఉంటే రేణ ఇటీవల రెండో పెళ్లిపై ఓపెన్ అయింది. అకీరా, ఆద్యే నన్ను పెళ్లి చేసుకోమని ప్రోత్సహిస్తున్నారు. నువ్వు ఎవరితో హ్యాపీగా ఉంటావో వాళ్లని పెళ్లి చేసుకో అంటున్నారు. మరో రెండేళ్లో నా పిల్లలకి పూర్తి అవగాహన వస్తుంది. అప్పుడు తప్పకుండా ఓ వ్యక్తిని పెళ్లి చేసుకుంటానని పేర్కొంది రేణూ.



# సాయిపల్లవి సీతకి సరిపోదంటూ విమర్శలు

ఇండియన్ సినిమా హిస్టరీలో భారీ బడ్జెట్ తో రాబోతోంది రామాయణ మూవీ. రణ్ బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతగా కనిపిస్తున్నారు. నితేష్ తివారీ డైరెక్షన్ లో వస్తోంది. దాదాపు రూ.900 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సాయిపల్లవిని పనిగట్టుకుని కొందరు నార్త్ యూట్యూబ్ ఛానెళ్లు, కొందరు బాలీవుడ్ మీడియా వాళ్లు ట్రోల్స్ చేస్తున్నారు. సాయిపల్లవి సీత పాత్రకు సరిపోదంటూ తెగ పోస్టులు పెడుతున్నారు. కాజల్ రావణుడి భార్యగా, రకుల్ శూర్పనకగా నటిస్తున్నారంటూ ఒక ప్రచారం అయితే నడుస్తోంది. దీంతో కాజల్ లాంటి అందమైన భార్య ఉండగా రావణుడు అందంగా లేని సాయిపల్లవి కోసం పరితపించడం ఏంటని వెకిలి పోస్టులు పెట్టేస్తున్నారు. పైగా గో వధ చేసే వారిపై గతంలో సాయిపల్లవి సానుభూతి చూపించింది కాబట్టి ఆమెను సీత పాత్రకు తీసుకోవడం ఏంటని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సాయిపల్లవి సీత పాత్రకు న్యాయం చేస్తుందని ఆమె ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే సీతమ్మ పాత్రలో చేయాలంటే అద్భుతమైన నటన వచ్చి ఉండాలని.. అది సాయిపల్లవికే ఉందంటున్నారు. పైగా ఇతర హీరోయిన్లలాగా సాయిపల్లవి ఎలాంటి ఎక్స్ పోజింగ్, బోల్డ్ పాత్రలు చేయలేదని.. కాజల్, రకుల్ అలాంటి పాత్రలు చేశారని చెబుతున్నారు. సీతమ్మ పాత్రలో చేయడానికి ఉండాల్సిన అన్ని అర్హతలు సాయిపల్లవికి ఉన్నాయంటున్నారు. అందం ముఖ్యం కాదని.. అభినయమే ముఖ్యం అంటూ ఆమెకు మద్దతు ఇస్తూ నార్త్ మీడియాను ఏకి పారేస్తున్నారు.



# రామాయణలో నుమంతుడిగా సన్నీ డియోల్

## తొలి భాగంలో కేవలం 15 నిముషాలు మాత్రమే

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారి రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. ఇటీవల ఇందులోని పాత్రలను పరిచయం చేస్తూ వీడియోను విడుదల చేయగా దానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ కనిపించనున్నట్లు- టీమ్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రెండు పార్టులుగా రానున్న ఈ సినిమా మొదటిభాగంలో ఆయన పాత్ర నిడివి చాలా తక్కువగా ఉండనున్నట్లు- సమాచారం. 15 నిమిషాలు మాత్రమే కనిపిస్తారట. రెండో భాగంలో ఆయన పాత్రే కీలకం కానున్నట్లు తెలుస్తోంది. పార్ట్ 2లో ఎక్కువసేపు కనిపించనున్నారట. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ ఈ వార్త మాత్రం సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు- తెలుస్తోంది. జఠాయువు పాత్రకు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్లు- సమాచారం. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమా మొదటిభాగం వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. రెండో భాగం 2027లో విడుదల కానుంది.

# 18నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్భ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది. అయితేఅనుకున్నంతగా ఇది సక్సెస్ సాధించలేదన్నది వేరు విషయం.

# సర్దార్ 2 25న విడుదల




2012లో ప్రేక్షకుల ముందుకు వచ్చి నవ్వులు పంచిన సినిమా 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా తెరకెక్కిన చిత్రం 'సన్ ఆఫ్ సర్దార్ 2'. అజయ్ దేవగణ్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ దీని ట్రైలర్‌ను విడుదల చేసింది. పంజాబీ అమ్మాయిగా సర్దార్‌తో కలిసి నవ్వులు పంచుతోంది మృణాల్. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685